# యోగాతో శారీరక, మానసిన ఆరోగ్యం

**జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చరకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 21:** యోగాతో శారీరక, మానసిన ఆరోగ్యం మెరుగవుతుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని ఇతరులతో కలిసి యోగా ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగాను జీవనశైలిలో భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవ చ్చున్నారు. పౌరులు అందరు ప్రతిరోజూ కనీసం కొన్ని నిమిషాలు యోగా చేయాలని కోరారు. జిల్లా ఆయుష్ శాఖ, స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా అధికారులు, విద్యార్థులు, వివిధ విభాగాల ఉద్యోగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

19వ వసంతంలోకి
# చరకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 22 జూన్ 2025 పేజీలు : 8

## హిందూ ధర్మంపై దాడిని తిప్పికొట్టండి



**చరకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 21 :** మల్లెపూలు పెట్టుకునే మహిళలను కించపరుస్తూ ఆంధ్రాలో కొందరు చేస్తున్న వ్యాఖ్యల వెనుక పెద్ద కుట్ర కోణం దాగి ఉందని కేంద్రహోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించా రు. ఇట్లాంటి వ్యాఖ్యలతో హిందూ మహిళల ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసి అన్యమతంలోకి మార్చుకోవా లనే కుట్ర జరుగుతోంద న్నారు. ఇది ముమ్మా టికీ హిందూ ధర్మంపై జరిగిన దాడిగా భావించి తిప్పికొట్టాల్సిన అవసరం ఉంద న్నారు. ఈరోజు మధ్యాహ్నం మానకొం డూరు నియోజకవర్గంలోని తిమ్మాపూర్ మండలంలోని రామక్రిష్ణానగర్ కాలనీలో రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన యోగా వేడుకలకు బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజ య్ మాట్లాడుతూ అన్ని టెన్షన్లు దూరం చేసిన మానసిక ప్రశాంతత కలిగించే శక్తి యోగా, ధ్యాన ప్రక్రియలకు ఉందని చెప్పారు. ఈ విషయంలో రామచంద్ర మిషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. హిందూ ధర్మ రక్షణ కోసం రామచంద్ర మిషన్ చేస్తున్న సేవలు ఎనలేనివని అభి ప్రాయపడ్డారు. అంతకుముందు ఉదయం కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ యోగా వేడుకలకు -2లో

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**-జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్**





**చరకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 21 :** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించగా, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ,పోలీస్ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యోగ విద్య ఒక అద్భుతమైన ప్రక్రియగా అభివర్ణిస్తూ, మన భారతావని ప్రపంచానికి అందించిన ఆరోగ్య ఫలం యోగ అని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించవచ్చన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం వలన ఆరోగ్యంగా జీవించవచ్చని, ఇందులో ఎటువంటి సందేహం లేదన్నారు. యోగా వల్ల మనదేశానికి ప్రపంచంలో ఒక మంచి స్థానం వచ్చిందని, ఇది ప్రతీ భారతీయుడు గర్వపడే అంశం అని, యోగ వల్ల జరిగే లాభాలు గురించి వివరించారు. అధికారులు, సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవలందించగలమన్నారు. మిగతా ఎక్సర్‌సైజ్ లగా కాకుండా , ఎక్కడైనా, ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా ఆరోగ్యాన్ని మానసిక సమతుల్యత లభించే ఏకైక మార్గం యోగ అని అన్నారు. యోగా ద్వారా మెరుగైన జీవనం, అద్భుతమైన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం, ఉత్తమ ఆలోచనలు కలుగుతాయన్నారు. అధికారులు,సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట పాటు యోగా చేస్తే చాలా వరకూ లైఫ్ స్టైల్ అనారోగ్యం పాలుకాకుండా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీలు రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్ , శ్రీధర్, రామ్ నరసింహా రెడ్డి, అనిల్ కుమార్, సుధాకర్,కరుణాకర్,రవి,సురేష్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**చరకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 21:** యోగా అందరికి అవసరమని మరియు యోగా ద్వారా సుఖవంతమైన జీవితాన్ని గడపవచ్చని తద్వారా రోజు వారి కార్యకళాపాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా చేసుకోగలుగుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వేడుకగా నిర్వహించినటువంటి యోగా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ యోగా అనేది పురాతన శాస్త్రమని మరియు ఈ శాస్త్రం ద్వారా సమాజంలో ప్రతిఒక్కరికి లాభాలు చేకూరుతాయని కాని దీనిని ప్రతి ఒక్కరు సరియైన పద్ధతిలో యోగా శాస్త్రంలో తెలుపబడినటువంటి నియమావళిని పాటించినట్లైతే ఎటువంటి వైద్య సలహాలు



అవసరముండదని అభిప్రాయదుతూ మన భారతదేశంలో ఆవిర్భవించినటువంటి ఈ యోగా శాస్త్రానికి చాలా ప్రాముఖ్యత ఉన్నదని, దీనిని మన దేశంలోనే కాకుండ ఇతర దేశాలలో సైతం ఒక గొప్ప ప్రక్రియగా పరిగనిస్తున్నారని తెలిపారు. యోగా అనేది రోజువారి కార్యక్రమంలా రూపొందించుకోవా లని మరియు క్రమం తప్పకుండా సాదన చేసేవారికి ఆరోగ్యకరమైన జీవితం లభిస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని




చెప్పారు. 5000 సం॥ల క్రితం నాటి యోగా శాస్త్రం ఋగ్వేదంలో స్పష్టంగా రూపొందించబడినదని మరియు వాటిలోని సూత్రాలను పాటించినట్లైతే ఎటువంటి -2లో

## దశాబ్దాల గిరిజనుల కల నెరవేరింది

**రాయికల్ జూన్ 21 :** జగన్నాథపూర్,బోర్నపల్లి వంతెన నిర్మాణం గిరిజనుల దశాబ్ద కలవని మాజీమంత్రి జీవన్ రెడ్డి అన్నారు. శనివారం జగన్నాథపూర్,బోర్నపల్లి వంతెన నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రికి వినతి పత్రం అందించగా బ్రిడ్జ్ రహదారి నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు మంజూరుకు జీ ఓ 207 ఉత్తర్వులు జారీ చేయడంపై మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ను కలిసి జీవన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాయికల్ మండలంలోని నూరు శాతం గిరిజన ప్రాంతమైన



జగన్నాథపూర్ గ్రామ ప్రజలు ఏళ్ల తరబడి వంతెన నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నారని, జగన్నాథ్ పూర్ బోర్నపల్లి వంతెన నిర్మాణానికి ఉత్తర్వులు జారీ చేయడంతో దశాబ్దాల గిరిజనుల కల నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు. వంతెన నిర్మాణంతో పాటు గిరిజన ఆవాస ప్రాంతాల వరకు బీటి రోడ్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్



రెడ్డితోపాటు,మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రొ. జయశంకర్‌కు ఘన నివాళ్లు




**చురకలు విలేకరి, వెల్గటూర్, జూన్ 21 :** వెల్గటూర్ మండల కేంద్రంలో మండల విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రో. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ తెలంగాణ గురించి తన జీవితాన్ని సర్వస్వం త్యాగం చేసిన మహా మేధావి అని కొనియాడారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలవిశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు సంకోజు తిరుమలచారి, ప్రధాన కార్యదర్శి రామగిరి నందయ్య, సంఘ నాయకులు, వడ్కాపురం తిరుపతి, నందయ్య, బ్రాహ్మణపెల్లి సతీష్, నరేందర్, కిషన్, సంకోజు ఈశ్వర్, పూసాల శ్రీనివాస్, తోగిటి ప్రభాకర్, విరన్, సంకోజు చారి, కాశ సత్యం, బ్రాహ్మణపెల్లి రవీందర్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో ఘనంగా యోగా దినోత్సవం



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 21 :** అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి కసుల్ల పావని ఆధ్వర్యంలో యోగగురువు కస్తూరి రాజన్న నేతృత్వంలో యోగాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి కసుల్ల పావని మాట్లాడుతూ ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికీ యోగ ధ్యానం ఎంతో అవసరమని, మానసిక ప్రశాంతతను ప్రసాదించడమే కాకుండా, ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతో సహాయపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ సుతారి నవీన్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాసభక్తుల రాజ శేఖర్, ఏజీపీ గోనే రాజేష్ ఖన్నా, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఘనంగా జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, జూన్ 21 :** ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలో శనివారం టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డబ్బా గ్రామ శాఖ ఆధ్వర్యంలో అమ్మకపేట గ్రామ పంచాయతీ, ప్రభుత్వ పాఠశాల, డబ్బా ప్రభుత్వ పాఠశాల, ఎర్రపూర్ తండా పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, డబ్బా గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూసా రాజేశ్వర్, మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, వి.డి.సి చైర్మన్ జనశంకర్, యువ నాయకుడు దేశెట్టి జీవన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మంపై దాడిని తిప్పికొట్టండి

**మొదటి పేజీ తరువాయి...** హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు ప్రధానమంత్రి మోదీయేనని కొనియాడారు. "ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టిన 2014లో ఇదే రోజున(జూన్ 21) ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ వేదికగా 'యోగా' గొప్పతనాన్ని, యోగావల్ల జరిగే మేలును వివరిస్తూ 'అంతర్జాతీయ యోగా డే' నిర్వహించాలని ప్రతిపాదించిన నాయకుడు మోదీ. ఆయన కృషివల్లే ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' జరుపుకోవాలని ప్రకటించింది. ఇయాళ ప్రపంచలోని 200 దేశాలకుపైగా ప్రజలు యోగా దినోత్సవాలు జరుపుకుంటున్నారంటే మోదీ చేసిన కృషి, మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలపట్ల ఉన్న నిబద్ధతే కారణం"అని పేర్కొన్నారు. "ఇయాళ ప్రపంచంలో ఏ దేశాల మధ్య చూసినా ఉద్రిక్త పరిస్థితులే కన్పిస్తున్నాయి. రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయిల్ ఇరాన్ యుద్దాలతోపాటు పాకిస్తాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాద చర్యలతో ప్రపంచమంతా ఆందోళన చెందుతోంది. ఇటువంటి తరుణంలో దేశాల మధ్య, మనుషుల మధ్య వైరం తగ్గించడానికి 'యోగా' ఎంతో మేలు చేస్తుంది. టెన్షన్లను దూరం చేసి మానసిక, ఆధ్యాత్మిక ప్రశాంతత కలిగించే సాధనమే యోగా. యోగ అంటే సాధన చేయడం.. అంతిమంగా మానవత్వాన్ని సాధించడమే యోగా లక్ష్యం. ప్రపంచమంతా మానవత్వం పరిమళిస్తే ఇక యుద్దాలకు తావే ఉండదు. అంతటి గొప్ప శక్తిని మోదీ నాయకత్వంలో ప్రపంచానికి అందించిన మహా'యోగమే యోగా..' అని తెలిపారు. "పోటీ ప్రపంచంలో తీవ్రమైన ఒత్తిళ్లకు లోనవుతూ బీపీ, షుగర్ వంటి అనారోగ్యాలను కొనితెచ్చుకుంటున్నాం. యోగాతో వాటిని దరి చేరనీయకుండా చేయవచ్చు. సంవత్సరంలో ఒకరోజు మాత్రమే యోగా చేసి చేతులు దులుపుకునేందుకు ఇది పెళ్లిరోజో, పుట్టినరోజో కాదని గుర్తుంచుకోండి. మీ ఆరోగ్యం బాగుండాలంటే, టెన్షన్ ను జయించాలంటే నిత్య సంతోషంగా ఉండాలంటే ప్రతిరోజు యోగాను మన జీవితంలో తప్పనిసరిగా భాగం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది"అని అభిప్రాయపడ్డారు.

## అల్ఫోర్స్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**మొదటి పేజీ తరువాయి....** కార్యక్రమానైన చాలా సులభంగా చేయగలుగుతామని చెప్పారు. భారతదేశంలో అమలు చేస్తున్న ఈ యోగా సాదన ప్రపంచంలోని అన్ని దేశాల వారు అమలు చేస్తున్నారని మరియు ఆరోగ్యంగా ఉండగలుగుతున్నారని పలు నివేదికల ద్వారా స్పష్టంగా తెలుస్తున్నదని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఈ వేడుకలను చాలా గొప్పగా ఆదర్శనీయంగా నిర్వహించడం ఒక ఆనవాయితి అని ఆ ఆనవాయితిని ఈ సం? సైతం రెట్టింపు ఉత్సాహంతో నిర్వహించడం చాలా హర్షదాయకమని తెలిపారు. ఉత్సవాలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు ఆసనాలు, ప్రాణయామం ఆసనాలు చాలా ఆకర్షనీయంగా నిలిచాయి. ముఖ్యంగా చిన్నారులు ప్రదర్శించినటువంటి పలు నృత్యాలు నాటికలు నూతన ఉత్సాహాన్ని నింపాయి. చివరగా ప్రతి ఒక్కరు యోగను మర్చిపోవద్దని యోగా మూలాలను ఎప్పటికప్పుడు సాధన చేస్తు అందరికంటే అగ్రగామిగా ఉండి సమాజ హితానికి తోడ్పాటును అందించాలని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేద్దాం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 21.:** కాంగ్రెస్ ప్రభుత్వ 420 మోసపూరిత హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేద్దామని ధర్మపురి నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలకు మాజీ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దిశా నిర్దేశం చేశారు. శనివారం వెల్గటూర్ ఉమ్మడి మండలం రాజారాంప ల్లి ఎస్ ఆర్ గార్డెన్ లోజరిగిన ధర్మపురి నియోజక వర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో కొప్పుల పాల్గొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిం చాలని ప్రజల్లో బిఆర్ఎస్ కు ఉన్న బలమెంటో చూపించాలన్నారు. స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నాయకులతో చర్చించారు. తెలంగాణ రాష్ట్రసాధనలో ఎన్నో ఉద్యమాలు, త్యాగాలు, దీక్షలతో కష్టనష్టాలు, ఆటు పోట్లు, చేదు అనుభవాలను చూసిన పార్టీ బిఆర్ఎస్ అంటూఉద్యమాన్ని స్ఫూర్తి గాతీసుకొని ముందుకువెళ్ళాలన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలఅమలుపై ప్రజలతో చర్చించాలని, కొంత మంది బిఆర్ఎస్ పార్టీని వదిలి పోయారని వారిని ఎట్టి పరిస్థితి లో తిరిగి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించే ప్రసక్తే లేదని కొప్పుల స్పష్టం చేశారు. 2001 కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీ పెట్టిన రోజున పెద్దపెద్ద నాయకు లు లేరు.

# రామంచలో ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న రైతులు

**-వాగు వద్దకు చేరుకున్న తహశీల్దార్, తిమ్మాపూర్ సిఐ, ఎస్సైలు..**

**-ఇసుక మాఫియాతో తమకు ప్రాణ భయం ఉందంటూ ఆవేదన..**

**-అధికారుల ముందు తమ గోడు వెళ్ళబోసుకున్న దళిత రైతులు..**

**-ఇందిరమ్మ లబ్ధిదారుల పేరుతో అక్రమ ఇసుక రవాణా**



**చురకలు విలేఖరి చిగురుమామిడి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు అధికారులు ఇచ్చే టోకెన్ ద్వారా ఒక్కొక్కరికి 8ట్రిప్పులు ఇసుక ఇవ్వాల్సి ఉండగా, దాన్ని అదునుగా చేసుకుని రామచ ఇసుక మాఫియా ఒక్కో టోకెన్ పై నాలుగు నుంచి ఐదు ఇసుక ట్రిప్పులు కొడుతు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని రామంచ గ్రామానికి చెందిన పలువురు అధికారులకు శనివారం ఫిర్యాదు చేశారు. ఆక్రమంగా ఇసుక తరలించడమే కాకుండా దళిత రైతులకు చెందిన భూముల పక్కన ఇసుక తవ్వకాలు జరపడంతో తమ భూములు కోతకు గురవుతాయని ఇసుక తీయొద్దని పలుమార్లు ట్రాక్టర్ యజమానియాలను వేడుకున్నప్పటికీ తను పట్టించుకోవడమే కాకుండా అడ్డు వస్తే చంపుతామని బెదిరింపులకు గురి చేస్తున్నారని తాహసిల్దార్ ముద్దసాని రమేష్, తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్, ఎస్సై సంధబోయిన శ్రీనివాస్ ల ముందు దళిత రైతులు మాస్టిన్ సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు దర్శనం శంకర్. నల్లగొండ. సంతు. రాజయ్య. స్వామి, ఖాశి, సంపత్ రమేష్, నర్సయ్య, పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రభుత్వం ఇచ్చిన భూముల్లో పంటలు పండించుకుంటూ తాము జీవిస్తున్నామని, ఇసుక తవ్వకాలు జరపొద్దు అంటే అడ్డు వస్తే ట్రాక్టర్లతో గుద్ది చంపేస్తామని ట్రాక్టర్ల సంఘం అధ్యక్షుడు సతీష్ యాదవ్ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని అధికారుల ముందు రోధించారు. తమకు హద్దులు నిర్ణయించి వారి నుంచి మాకు కాన భయం ఉందని తమకు న్యాయం చేయాలని మాస్టన్ కులస్తులు అధికారం ముందు వివరించారు.

రైతుల పొలాల పక్కన ఇసుక తీసిన, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక తరలించడంలో అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు ట్రాక్టర్ల యజమానులను హెచ్చరించారు. ట్రాక్టర్ల యజమానులకు, దళిత రైతులకు మధ్య చాలాసేపు వాగ్వాదం చోటుచేసుకోగ వందలాది ట్రాక్టర్లు నిలిచిపోయాయి. అధికారుల జోక్యంతో వివాదం సద్దుమణిగడంతో ఇసుక ట్రాక్టర్లు బయటకు వచ్చాయి.

# మెట్టుపల్లి స్వర్ణకార సంఘం ప్రమాణ స్వీకరన



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, జూన్ 21 :** స్వర్ణకార సంఘం ప్రమాణ స్వీకారన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ గారు రాష్ట్ర ఉపాధ్యక్షులు పభోజి లక్ష్మీనారాయణ. జగిత్యాల జిల్లా స్వర్ణకార కార్యదర్శి గుగ్గిళ్ళ సత్యనారాయణ పాల్గొన్నారు. ముందుగా మెట్పల్లి స్వర్ణకార సంఘ నూతన ఎన్నికైన అధ్యక్ష కార్యవర్గం అధ్యక్షుడిగా వంగల మహేష్ ఉపాధ్యక్షుడిగా శ్రీపాద సతీష్,ప్రధాన కార్యదర్శి తోగిటి విద్యాసాగర్,సహాయ కార్యదర్శి కలికోట లక్ష్మణ్ ,కోశాధికారిగా మల్యాల శేఖర్ లను ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారిని శాలువతో సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా నూతన స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూస్వర్ణకార సంఘం అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకెళ్తానని,తన ఎన్నికకు సహకరించిన స్వర్ణకార సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు. కొమిరెడ్డి విజయ్ ఆజాద్ మాట్లాడుతూ స్వర్ణకార సంఘానికి తన వంతుగా సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందుల శ్రీనివాస్ తొగిడి రమేష్ నాంపల్లి మారుతి వంగల మహేందర్ , ఉజ్జల బుచ్చిరెడ్డి,ఇల్లెందుల రామానుజం, దోనోజి వెంకటేష్తి, ఇల్లెందుల శ్రీధర్, తిరుమల, చారి ఇల్లెందుల కిషన్ కోటగిరి దశరథం ఇల్లెందుల రమేష్ గాలి పెల్లి నాగరాజు బెజ్జాలపు నవీన్, రఘు నందు సంఘ ముఖ్య నాయకులు సంఘసభ్యులు పాల్గొన్నారు.

# అరుణోదయ డిగ్రీ కళాశాలలో వీడ్కోలు వేడుకలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్ 21 :** కోరుట్ల పట్టణంలోని పి.బి గార్డెన్స్‌లో వీడ్కోలు వేడుకలు నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా కళాశాల కరస్పాండెంట్ ప్రవీణ్ మాట్లాడుతూ పోతని ప్రవీణ్ విద్యార్థులు అన్ని రంగాలలో ముందు ఉండాలి అని సూచించారు. విద్యార్థులు కంప్యూటర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషిన్ లెర్నింగ్లలో మంచి ప్రతిభా కనబరిస్తే భవిష్యత్తు విద్యార్థులదే అని మార్గ నిర్దేశం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ పోతని నవీన్ మాట్లాడుతూ విద్యార్థులకు కోరుట్ల నియోజకవర్గంలో నాణ్యమైన డిగ్రీ విద్య అందించే ఏకైక డిగ్రీ కళాశాల అరుణోదయ డిగ్రీ కళాశాల అని తెలపడం జరిగింది. మారుమూల పట్టణ ప్రాంతాలలో ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ పూర్తి చేసినటువంటి విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ స్కిల్ ప్లస్ ప్రోగ్రాం ద్వారా కళాశాలలో అందించడం జరిగింది. ట్రైనింగ్ పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. కళాశాలలో నిర్వహించిన స్పోర్ట్స్ కల్చరల్ ఆక్టివిటీస్ లలో గెలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో కేరళ స్కూల్ కరస్పాండెంట్ భారీ, బట్టు హరికృష్ణ,కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్, ప్రిన్సిపల్ పోతని నవీన్ కుమార్ అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంక్షలు లేకుండా రైతులందరికి రైతు భరోసా అందించాలి

**-మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 21 :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆంక్షలు లేకుండా రైతులందరికి రైతు భరోసా అందించాలని జగిత్యాల మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. శనివారం సారంగాపూర్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఓ ఏడాదికి ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి, కేవలం రూ.12 వేలు మాత్రమే అందిస్తుందన్నారు. వాడు మాజీ సీఎం కేసిఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో లేకున్నా రైతులకు విత్తనాలు నాటి సమయానికి రైతుబంధును ఏలాంటి ఆంక్షలు లేకుండా అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతులను మోసం చేస్తుందని,మహిళలకు ఇస్తామన్న రూ.2500 పెన్షన్ ఏమైందని , కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ తో పాటు తులం బంగారం ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తేలు రాజు, అనంతుల గంగారెడ్డి, ప్రసాద్, మల్లేష్, జగన్, మదన్, గంగాధర్, నరేష్, అంజన్న, రమేష్, శేఖర్, శ్రీధర్, భాస్కర్, వెంకటేష్, సుమన్, శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దొంగల ముఠా అరెస్టు..

**-వివరాలు వెల్లడించిన మెట్‌పల్లి ఎస్ఐ కిరణ్ కుమార్**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 21 :** ట్రాన్స్ఫార్మర్ల రాగి తీగలు, ఆయిల్ను దొంగలిస్తున్న ముఠాను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు మెట్ పల్లి ఎస్ఐ పబ్బ కిరణ్ కుమార్ తెలిపారు. శనివారం మెట్పల్లి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెట్పల్లి మండలంలోని వెల్లులకు చెందిన మోతె సాయి. మెట్పల్లి పట్టణానికి చెందిన పల్లపు మల్లేశంలు ఆర్థిక ఇబ్బందులతో సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ట్రాన్స్ఫార్మర్ల రాగి తీగలు, ఆయిల్ను దొంగలించి వాటిని విక్రయించి సోమ్ము చేసుకునే వారని, నిందితులను శనివారం పట్టుకొని వారి వద్ద నుండి 100 కిలోల రాగి తీగ, ట్రాన్స్ఫార్మర్ ఆయిల్, టివిఎస్ ఎక్సెల్ ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసు త్వరగా చేధించి నిందితులను పట్టుకోవడానికి కృషి చేసిన మెట్పల్లి సీఐ అనిల్కుమార్, ఎస్ఎస్ఐ కిరణ్కుమార్, కానిస్టేబుళ్లు విశాల్, ప్రణయ్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మెట్పల్లి డిఎస్పీ రాములు అభినందించారు.

## ప్రొ,జయశంకర్‌కు విశ్వబ్రాహ్మణ సంఘం ఘన నివాళి



**చురకలు విలేఖరి, వెల్గటూర్, జూన్ 21 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో శనివారం మండల విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని నిర్వహించి ఘనంగా నివాళు లర్పించారు. తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు అహర్నిశలు కృషిచేసిన మేధావి అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులుసంకోజుతిరుమలచా రి, ప్రధాన కార్యదర్శి రామగిరి నందయ్య, సంఘ నాయకులు, వడ్కాపురం తిరుపతి, నందయ్య, బ్రాహ్మణపెల్లి సతీష్, నరేందర్, కిషన్, సంకోజు ఈశ్వర్, పూసాల శ్రీనివాస్, తోగిటి ప్రభాకర్, విరన్, సంకోజు చారి, కాశ సత్యం, బ్రాహ్మణపెల్లి రవీందర్, అరుణ్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రంలో భాగంగా పండ్లు పంపిణీ చేశారు.

## యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

**-యోగ చేయడం జీవితంలో ఓ భాగం చేసుకోవాలి ప్రిన్సిపల్ స్వప్న**



**చురకలు విలేఖరి, జగిత్యాల,జూన్, 21 :** యోగ చేయడంవల్ల శారీరకంగా మానసికంగా, ఆరోగ్యంగా ఉంటాము యోగా అనేది మన నిజ జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలనీ ప్రిన్సిపల్ స్వప్న పేర్కొన్నారు .అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్లేట్ హైస్కూల్లో ఇంటర్నేషనల్ యోగ డే ని ఘనంగా నిర్వహించారు యోగా ఉపాధ్యాయుడితో యోగాసనాల ప్రాముఖ్యత వాటి వల్ల చేకూరే లాభాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ స్వప్న మాట్లాడుతూ రోజువారి కార్యకలాపాల్లో యోగ నీ అలవర్చుకోవాలని యోగా ద్వారా మానసిక ఉల్లాసం ఆత్మ శుద్ధి శారీరక బలం లాంటివి చేకూరుతాయని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జగన్ రెడ్డి డైరెక్టర్లు తిరుపతిరెడ్డి, రాజ్యలక్ష్మి ఇన్చార్జి మల్లికార్జున్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒక మార్పు - అభివృద్ధికి మలుపు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,జూన్ 21 :** 100 రోజుల ప్రణాళికలో భాగంగా మెట్పల్లి పట్టణములో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పట్టణంలోని 12వ వార్డులో జెసిబి ద్వారా మెయిన్ డ్రైనేజ్ పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మాట్లాడుతూ, మెట్ పల్లి పట్టణంలోని 12వ వార్డులో మెయిన్ డ్రైనేజ్ పూడిక తీయడం జరుగుతుందని తెలిపినారు పట్టణంలోని అన్ని వార్డులలో మెయిన్ డ్రైనేజ్ పూడిక తీయడం జరుగుతుందని వర్షాకాలం దృశ్య ఎక్కడ నీరు ఆగకుండా చూస్తున్నామని పట్టణ ప్రజలు సహకరించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, పాల్గొన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**-సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు**



**చురకలు విలేకరి,మెట్ పల్లి, జూన్ 21 :** ప్రతిరోజు యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధించ వచ్చని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగే శ్వర్ రావు అన్నారు.అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిం చిన యోగ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,యోగ అనేది ఒక్కరోజు కాకుండా ప్రతిరోజూ చేయాల్సిన ఆరోగ్య నియమని అన్నారు. అంతకు ముందు యోగ గురూజీ డా. రాజ రత్నాకర్ వివిధ యోగాసనలు వేయిం చడంతో పాటు ఎలాంటి ఆసనం వేయ డం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో వివరించారు.న్యాయ వాదులకు ఉచితంగా యోగ నేర్పించ డానికి తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నాయన్నారు.అనంతరం యోగ గురువు రాజారత్నాకర్‌ని బార్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనం గా సన్మానించారు.ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ట్రెజరర్ పడిగెల శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ గజేల్లి రాందాస్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్, న్యాయవాదులు ఓగులపు శేఖర్,మన్నె గంగాధర్, గురి జెలా గోపి, బద్దం లక్ష్మారెడ్డి, వడ్డేపల్లి శ్రీనివాసన్, రాజ్ మహ్మద్, మగ్గిడి వెంకట నర్సయ్య, తునికి వేణు గోపాల్, రాంపల్లి జగన్, గుమ్మడి రాజేశ్వర్ గౌడ్, మగ్గిడి నర్సయ్య, కోల అశోక్ గౌడ్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# దైనందిన జీవనంలో యోగా ఒక భాగం కావాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 21 :** యోగ సాధన ద్వారా మనిషి శక్తివంతుడై మానసిక ఉత్తేజం, ఏకాగ్రత పొందుతాడని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి పెరంబు దూరి లింబగిరి స్వామి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మెట్టుపల్లి నగర శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టేడియంలో అంతర్జాతీయ యోగ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఋషులు, పూర్వీకులు అందించిన గొప్ప దివ్య ఔషధం యోగానని, మనమంతా నిత్య యోగా సాధనతో ప్రశాంతత జీవనం లభిస్తుందని దైనందిన జీవనంలో యోగా ఒక భాగం కావాలని పేర్కొన్నారు. పలువురు పట్టణ ప్రముఖులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు యువకులు కలిసి యోగాసనాలు సాధన చేశారు యోగాచార్యులు చిట్యాల బాలయ్య మరియు హన్మండ్లు గార్లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నగర కార్యవాహ మామిడాల శివ కళ్యాణ్, తోపారపు నాగయ్య, గుంటుక గంగాధర్, బెజ్జారపు మురళి, అంబల్ల జగన్, ఆల్ రౌండర్ గంగాధర్,మహేష్ చారి, గోపి, చిట్యాల శ్రవణ్, పలువురు పట్టణ యువకులు, విద్యార్థులు, వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 21 :** మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన అంబటి శృతి(27) అనారోగ్య కారణంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం అంబటి శాంతారం కూతురు అయిన శృతి కి వేములకుర్తి గ్రామానికి చెందిన వ్యక్తి తో ఏడాది కిందట వివాహమవ్వగా అతని భర్త గత ఆరు నెలల క్రితం దుబాయ్ వెళ్ళడంతో గత 15రోజుల క్రితం శృతి తన సొంత గ్రామనికి వచ్చి ఒంటరితనాన్ని తట్టుకోలేక, చిన్నప్పటినుండి దగ్గు మరియు నిద్రలేమితనం అను ఆనారోగ్య సమస్యలతో తీవ్రంగా బాధపడుతూ జీవితంపై విరక్తి చెందిన శృతి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు శృతి మరణంపై ఎలాంటి అనుమానాలు లేవనీ కేవలం అనారోగ్య సమస్యతో ఆత్మహత్య చేసుకుందని తల్లిదండ్రులు, అత్తమామలు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

## ముకేష్ ఖన్నాను అభినందించిన మంత్రి



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 21 :** అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో బీహార్ లో నిర్వహించే విశారద్ ట్రైనింగ్ శిక్షణకు కాంగ్రెస్ సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజీ ముకేశ్ ఖన్నా ఎన్నికయ్యారు. శనివారం తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ మంత్రి జీవన్ రెడ్డిలు ముకేష్ ఖన్నాను అభినందించారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 21 :** యోగా సాధనతో మానసిక ఉల్లాసంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకులు దామెర సుధాకర్ అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురష్కరించుకొని ధర్మపురిలోని శ్రీలక్ష్మినరసింహ ఎసి ఫంక్షన్ హాలులో శనివారం యోగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యజీవితం లో ప్రతి మనిషికి యోగ తప్పనిసరని యోగ సాధన ద్వారా శరీరంలో అనేకమైన మార్పులు కల్పిస్తాయని యోగాను మించిన సాధన మరొకటి లేదని సూచించారు. ముందుగా పట్టణానికి చెందిన పలువురు యోగా సాధకులతో వివిద రకాలైన ఆసనాలు వేయించారు.అదే విధంగా మండలంలోని నేరెల్ల గ్రామంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## మెప్మా ఆధ్వర్యంలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 21:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో శనివారం కోరుట్ల పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా ఆర్పీలు, మహిళా సంఘల సభ్యులు తయారు చేసిన పదార్థాలను స్టాళ్లు ఏర్పాటుచేసి విక్రయించారు. తాజా మాజీ కౌన్సిలర్ నయీం స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ లో పాల్గొని విక్రయిస్తున్న పదార్థాలను కొనుగోలు చేశారు.

## యోగ శారీరక, మానసిక ఆరోగ్యానికి దివ్యౌషధం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 21 :** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల విద్యాశాఖ ప్రతి పాఠశాలలో ప్రపంచ యోగ దినోత్సవాన్ని నిర్వహించాలని, పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు యోగా ను దిన చర్యగా పాటించాలని కోరడంతో శనివారం పాఠశాలలో యోగ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల పాశిగామ లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నుండి సర్టిఫైడ్ యోగ టీచర్ గా శిక్షణ పొందిన ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు గ్రామస్తులకు స్థానిక దేవాలయం ప్రాంగణంలో ఆసనాలతో పాటు యోగ ప్రాధాన్యతను వివరించారు. దీనికి కేంద్ర ప్రభుత్వం నుంచి యోగా సంఘం పాత్ర అనే అంశంలో పాఠశాలకు సర్టిఫికెట్ కూడా లభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేష్, రజిత అంగన్వాడి టీచర్ రాజేశ్వరి, ఆలయ చైర్మన్ బర్పాటి జనార్ధన్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులు,సిబ్బందికి ప్రశంసాపత్రాలు



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 21 :** జూన్ 14న నిర్వహించిన జాతీయ మెగా లోక్ ఆదాలల్లో జగిత్యాల జిల్లా పరిధిలో 2500 కేసుల పరిష్కారానికి కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, కోర్టు సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులను శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి అభినందించి ప్రశంసాపత్రాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి మాట్లాడుతూ జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది. బార్ అసోసియేషన్ సభ్యులు ఎంతో కష్టపడి కేసుల్లో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గమే రాజమార్గమని తెలిపి, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, ఇరువర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసులను పరిష్కరించడానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జిల్లా అదనపు జడ్జి ఎస్.నారాయణ,సెక్రటరీ లీగల్ సెల్ జగిత్యాల వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ, న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంపై నిరసన



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 21 :** పాలస్తీనా, ఇరాన్ దేశాలపై అమెరికా మద్దుతు ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఖండిస్తూ శనివారం అంబేద్కర్, పూలే వామపక్షాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జగిత్యాలలోని తహసీల్ చౌరస్తా వద్ద నాయకులు శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇజ్రాయిల్ అమెరికా మద్దతుతో పాలస్తీనా, ఇరాన్ దేశాలపై యుద్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, బలహీనంగా ఉన్న పాలస్తీనా శరణార్థులపై ఇజ్రాయిల్ బాంబుల వర్షం కురిపిస్తుందని, యుద్ధంతో చిన్నారులు, సామాన్య ప్రజలను బలిగొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీర్ ఖాజీం అలీ, వెన్న సురేష్, ముకస్సర్ అలీ నేహల్, భువనేశ్వరీ, విట్టల్, రాజమల్లయ్య, నారాయణ, ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం ఎదుట రోడ్డుపై ప్రమాదం

**-ఇరువురికి తీవ్ర గాయాలు పరిస్థితి విషమం**
**-నుజ్జు నుజ్జైన కుడికాలు రాములు ను హైదరాబాదు నిమ్స్ కు తరలింపు**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 21 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ కార్యాలయం ముందు సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు శనివారం ఉదయం ఢీకొన్న ఘటనలో ఎల్లారెడ్డి పేట మండల కేంద్రానికి చెందిన విఆర్ఏ బాధ చిన్న రాములు ,(68) తీవ్రంగా గాయపడ్డాడు,అతని కుడికాలు నుజ్జు నుజ్జు అయింది,తీవ్ర రక్తస్రావం అయ్యి తీవ్రంగా గాయ పడ్డాడు, పరిస్థితి విషమంగానే ఉంది.రాజన్న పేట గ్రామానికి చెందిన తిమోతి అనే యువకుడు కూడాతీవ్రంగా గాయ పడ్డాడు.ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ రమాకాంత్ ఘటనస్థలికి చేరుకొని స్థానికులతో కలిసి 108 వాహనం లో గాయపడిన ఇద్దరినీ మండల కేంద్రంలోని అశ్విని ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్య సిబ్బంది ఇరువురికి వైద్య సేవలు అందిస్తు న్నారు. ఎల్లారెడ్డి పేట మండల కేంద్రానికి చెందిన వీఆర్ ఏ బాధ రాములు (68) డ్యూటీ చేయ డానికని తహసిల్దార్ కార్యాలయానికి ఉదయం తనఎక్సల్ వాహనంపై సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారి గుండా కుడివైపు కార్యాల యం వైపు వెళుతుండగా వెనుకాలే రాజన్నపేట గ్రామానికి చెందిన యువకుడు తన ద్విచక్ర వాహనంపై రాజన్నపేట నుండి సిరిసిల్ల వైపు అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ఢీకొట్టాడు ఈ సంఘటనలో విఆర్ఏ బాధ చిన్న రాములు కుడికాలు నుజ్జు నుజ్జు అయ్యి తీవ్రంగా రక్త శ్రావం అయ్యి ఘటన స్థలంలో సృహా కోల్పోయి పడి ఉన్నాడు ద్విచక్ర వాహనంతో ఢీ కొట్టి గాయపరిచిన రాజన్న పేట గ్రామా నికి చెందిన తిమోతి ఆనే యువకుడు రోడ్డుపై తీవ్రంగా గాయపడి ఉన్నాడు, చెవుల నుండి రక్తస్రావం అయింది,ఈ విషయాన్ని ఇరుగుపొరుగు వాహన దారులు 108కు,పోలీసులకు, సమా చారం అందించారు,వెంటనే హుటా హుటిన ఘటన స్థలానికి ఎల్లారెడ్డిపేట పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు నందికిషన్ బండారి బాల్రెడ్డి పరశురాములుగౌడ్ ఘటనాస్థలికి చేరుకున్నారు,అందరు కలిసి రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇరువురిని 108 వాహనంలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని హాస్పిటల్ కు తరలించారు,ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సింగిల్ విండో అధ్యక్షులు కుందారపు కృష్ణారెడ్డి మీసం రాజం, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొమ్మటి నరసయ్య సద్ది లక్ష్మారెడ్డి,షేక్ గౌస్ బాయి,గుండాడి రాంరెడ్డి,బాధ రమేష్ మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షులు వడ్నాల నారాయణలు ఆర్ ఐ శ్రవణ్ రెవెన్యూ సిబ్బంది,గాయ పడిన వారిని పరామర్శించారు, వీరిరువురికి మెరుగైన వైద్యాన్ని అందించాలని అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ జి సత్యనారా యణ స్వామిని, డాక్టర్ జి అభినయ్‌ని వారు కోరారు. రాములు పరిస్థితి విషమంగా ఉండడంతో అతన్ని హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించాలని డాక్టర్లు సూచించడంతో అతన్ని అంబులెన్సో అతని బంధువులు తరలించారు. రాజన్నపేట గ్రామానికి చెందిన తిమోలికి చికిత్సఅందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.బాధిత కుటుం బానికి వైద్య ఖర్చుల కొరకు తక్షణ సహాయం అందజేసిన రెవెన్యూ అధికారులు ఎల్లారెడ్డిపేట మండల తహసీల్దార్ కార్యాలయం లో విలేజ్ రెవిన్యూ ఉద్యోగిగా పనిచేస్తున్న బాధ పెద్ద రాములు తహసీల్దార్ కార్యాలయం కు విధులు నిర్వహించ డానికి వెళ్తున్న క్రమంలో వేరే ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన సంఘటనలో తీవ్రంగా గాయ పడిన పెద్ద రాములు భార్యకు రాములు కు తక్షణ వైద్య ఖర్చుల కింద 20 వేల రూపాయలు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రవణ్ అందజేశారు ఆయన విఆర్ఏ మంగూరపు అశోక్, మున్నూరు కాపు సంఘ నాయకులు నంది కిషన్, బాధ రమేష్ తదితరులు ఉన్నారు.

**వీఆర్ఏల సంగం తరపున ఆర్థిక సహాయం అందజేస్తాం**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన వీఆర్ఏ బాధ చిన్న రాములు రోడ్డు ప్రమాదంలో గాయపడినందున ఆయనకు వీఆర్ఏ సంఘం తరపున త్వరలోనే ఆర్థిక సాయం అందజేస్తామని వీఆర్ఏ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త మల్లయ్య తెలిపారు,

# యోగా ద్వారా శరీరము, మనసు, ఆత్మ ఏకమవుతాయి




**చురకలు ప్రతినిధి, హనుమకొండ జూన్ 21 :** ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా పీవీ రంగారావు తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల వంగర గ్రామం, భీమదేవర పల్లి మండలం హనుమకొండ జిల్లా యందు యోగ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుల్తానా, వంగర సబ్ ఇన్స్పెక్టర్ దివ్య పిఈటి జి. కృష్ణవేణి విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుల్తానా మాట్లాడుతూ యోగా ద్వారా శరీరము,మనసు, ఆత్మ ఏకమై మనలో పాజిటివిటీని పెంపొందిస్తుందని,నెగిటివిటీని దూరం చేస్తుందన్నారు.యోగా ద్వారా మంచి ఆలోచనా దృక్పథం ఏర్పడుతుందన్నారు. యోగా శిక్షణ కేంద్రాల సమాచారం ద్వారా యోగా నేర్చుకోవాలి అనుకునే వారికి ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. యోగా సాధన చేయడం ద్వారా శరీరం వింటుందన్నారు. యోగా చేయకపోతే శరీరం చెప్పినట్టు వినాల్సి వస్తుందన్నారు. వంగర సబ్ ఇన్స్పెక్టర్ దివ్య మాట్లాడుతూ మనల్ని మనం కాపాడుకోవడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.మన పూర్వీకులు మన శరీరంలోని ప్రతి అవయవాన్ని కదిలించి, ప్రసరణను మెరుగుపరిచే అద్భుతమైన యోగాను మనకు అందించారని పేర్కొన్నారు. అనంతరం పిఈటి జి. కృష్ణవేణి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ కనబరచాలని పేర్కొన్నారు. ఆరోగ్య సంరక్షణకు యోగా, వ్యాయామం తప్పనిసరిగా చేయాలన్నారు.

# గుండారం పాఠశాలలో యోగా దినోత్సవం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 21 :** కమాన్ పూర్ మండలం గుండారం ప్రభుత్వ పాఠశాల లో అంతర్జాతీయ యోగా దినోత్సవం శనివారం నిర్వహించారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రాథమికోన్నత పాఠశాల గుండారం లో యోగా సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని గూర్చి ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి మాట్లాడుతూ యోగా అనేది మన ఋషులు మనకందించిన గొప్ప వరం. నిత్యం యోగా ఎవరైతే చేస్తారో వారికి గుండె, నరాల సంబంధమైన వ్యాధులు రావని, భారతదేశం ప్రపంచానికి అందించిన ఆరోగ్యవిద్య యోగా అని మన దైనందిన జీవితంలో యోగా ను ఆచరిస్తే ఆనందంగా,ఆరోగ్యంగా ఉంటామని తెలియజేశారు విద్యార్థులు త్రికోణాసనం,చక్రాసనం, కుకుటాసనం, సూర్య నమస్కారాలు మొదలైన ఆసనాలు వేసి చూపించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సత్యనారాయణ, రాజు,మునేష్, సంతోష్, తన్వీర్ సుల్తానా, ఉమామహేశ్వరి విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 21 :** ఎల్లారెడ్డిపేట మండలం గుండారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల1వ తరగతిలో నూతనంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణాది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, ఇప్పటివరకు 22 అడ్మిషన్ వచ్చాయని అందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ భూక్యా శంకర్ నాయక్ గారు, ఏ ఏ పి సి చైర్మన్ పద్మ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్‌ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

**-రాష్ట్ర ప్రభుత్వానికి సామాజిక కార్యకర్త విజ్ఞప్తి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 21 :** ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి హుయత్మకంగా ఉద్యమకారులను ముందుండి నడిపించిన ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ జాతిపితగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని సామాజిక కార్యకర్త, మంథని విద్యార్థి సంఘం నాయకుడు బెజ్జంకి దిగంబర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో తొలి దేశ మలిదశ ఉద్యమాల్లో ఎప్పటికప్పుడు ఉద్యమకారులకు దిశా నిర్దేశం చేస్తూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు త్రికరణ శుద్ధితో పనిచేసిన గొప్ప నాయకుడు జయశంకర్ అని ఆయన కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత జరిగిన రాజకీయాల్లో ఆయన సేవలను గుర్తించే వారే కరువయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపునిస్తున్న ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జయశంకర్ సేవలకు గుర్తుగా ఆయనను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలన్నారు.ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి ఇండస్ట్రీస్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు లను ఆయన కోరారు.

## ట్రాన్స్ఫారంలోని కాపర్ వైర్ దొంగలించిన దుండగులు



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 21 :** వీణవంక మండల పరిధిలోని బొంతుపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కరెంటు ట్రాన్స్ఫారం నుండి కాపర్ వైర్ ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించడం జరిగింది. గ్రామస్తులు విషయంను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించినట్లు తెలిపారు.

## గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,జూన్ 21 :** మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ దామోదర్ రావు నిధులు 5 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన ఓపెన్ జిమ్ ను ప్రారంభించి..గొర్రెపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్..

### మనిషి జీవితాన్ని ఆరోగ్యంగా,

# ఆనందంగా, సాత్వికంగా తీర్చిదిద్దేదే యోగ

**-అంతర్జాతీయ యోగ డే సందర్భంగా యోగ అనుభవజ్ఞులు దుంపేన రమేష్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 21 :** ఒక శక్తివంతమైన సాధనం. మనిషి జీవితాన్ని ఆరోగ్యంగా, ఆనందంగా, సాత్వికంగా తీర్చిదిద్దేదే యోగ అని యోగ అనుభవజ్ఞులు దుంపేన రమేష్ అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎల్లారెడ్డిపేట పోలీస్ శాఖ సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై రమకాంత్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షులు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వేరువేరుగా యోగ అనుభవజ్ఞులు దుంపేన రమేష్ యోగ గురించి తన అనుభవాలను వివరించారు.ఈ సందర్భంగా దుంపెన రమేష్ మాట్లాడుతూ ఒక శక్తివంతమైన సాధనం.ఇది శరీరానికి వ్యాయామం మాత్రమే కాదు, మనసుకు శాంతి, ఆత్మకు జ్ఞానం అందించే అద్భుతమైన మార్గం.ప్రతి ఒక్కరూ రోజులో కనీసం ఒక 30 నిమిషాలు యోగానికి కేటాయించాలన్నారు.దీనివల్ల మనుషులు నయం చేయలేని ఎన్నో సమస్యలను నయం చేయవచ్చు. కానీ, ప్రస్తుత సమాజంలో యోగ యొక్క ప్రాముఖ్యతను మర్చిపోయారన్నారు. ముందు చెప్పినట్టుగానే యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు జీవన విధానం. భారత ప్రధాని నరేంద్ర మోడీ కృషి ఫలితంగా, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందన్నారు.ఈ ఒక్క ఎగ్జాంపుల్ చాలు యోగ అవసరాన్ని విశ్వవ్యాప్త ప్రాముఖ్యతను తెలియజేయడానికి. "యోగ ఫర్ వెల్-బీయింగ్" అనే నేపథ్యంతో మొదలైన ఈ ఉద్యమం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేస్తోందన్నారు. యోగ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి, బిజెపి నాయకులు మద్దుల బుర్గారెడ్డి, సత్యం రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు నంది నరేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్లు, జ్యోతి రావు పూలే డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

# తెలంగాణకు మార్గ దర్శకుడు ఆచార్య జయశంకర్ సార్

**-రైతు ప్రజాసంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు**

**చురకలు విలేఖరి వీణవంక జూన్ 21 :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ప్రొఫెసర్ జయశంకర్ సార్ పాత్ర మరువలేనిదని తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అనునిత్యం పరితపించి ఐదు దశాబ్దాల తెలంగాణ పోరాటానికి మార్గ దర్శకుడిగా నిలిచిన జయశంకర్ సార్ పాత్ర తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు లో మరువలేనిదని,రైతు ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు.ఆచార్య జయ శంకర్ సార్ వర్ధంతి సందర్భంగా శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో మదీనా కాంప్లెక్స్ వద్ద నెలకొల్పిన ఆయన విగ్రహానికి పోలాడి రామారావు నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పోలాడి రామారావు మాట్లాడుతూ రాష్ట్ర సాధనే ఆశగా, శ్వాసగా తన యావత్ జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా ఆచార్య జయ శంకర్ సార్ తన జీవితాన్ని గడిపారని అన్నారు.మలిదశ ఉద్యమానికి సిద్ధాంత కర్తగా నాలుగు కోట్ల ప్రజలలో ఉద్యమ చైతన్యాన్ని రగిలించి తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ధాతగా జయశంకర్ సార్ నిలిచారని ఆయన కొనియాడారు.




మా తెలంగాణ మాగ్గావాలి అని విద్యార్థి దశ నుంచే తెలంగాణ ఉద్యమానికి ఎలుగెత్తి,మలి దశ ఉద్యమంలో ఆచార్య జయశంకర్ సార్ సిద్ధాంత కర్తగా కీలకంగా వ్యవహరించి తెలంగాణ రాష్ట్ర కల సాకారమైనా రాష్ట్ర ఏర్పాటును కళ్ళారా చూడకుండానే కన్నుమూసిన జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా నేడు ప్రజా సంఘాల తరపున రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణా రాష్ట్ర సాధనలో ప్రజల్లో చెరగని ముద్ర వేసిన జయశంకర్ సార్ చేసిన సేవలు స్మరించుకుంటూ నివాళులు అర్పించినట్లు రామారావు తెలిపారు.

# ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలి

**-ఓ నిరుపేద గ్రామీణ కళాకారుడి ఆవేదన**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 21 :** ఆధునిక పోటీ ప్రపంచంలో గ్రామీణ ప్రాచీన కళలకు ఆధరణ కరువయ్యి వాటిపై ఆదారపడి జీవించే వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. కులవృత్తిని చేసుకుంటూ చిన్నప్పటినుండి జానపద, సంస్కృతిక కళల పై మక్కువ పెంచుకుని స్వయంగా తబలా వాయిద్యంలో ప్రావీణ్యం సాధించడమే కాకుండా నాటకం, బాగవతాల్లో పలు పాత్రల్లో నటించి మెప్పించిన ఓ కళాకారుడు అటు కులవృత్తి నడువక,జనపద కళలుఆధరణ కోల్పోవడంతో ఉపాధి కరువై కడుపేదరికంతో ఇబ్బందులు పడుతూ ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం బొంకూర్ గ్రామానికి చెందిన గొల్లపల్లి గంగారాం (65) తన చిన్నప్పటి నుండి కమ్మరి వృత్తిని చేసుకుంటూ, తబలా వాయిద్యం తోపాటు గాయకుని గా స్వయంకృషి తో జానపద కళల పై మక్కువ పెంచుకొని భజన కళాకారుడిగా ఎదిగాడు. నాటకాలు, భాగవత, యక్షగాణాల్లో పలు పాత్రలు పోషించి గ్రామీణ కళాకారు డిగా ఎదిగాడు.మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం సత్య నారాయణ స్వామి ఆలయంలో భజనబృందంలో సభ్యుడిగా పనిచేశాడు.కిరాత అర్జునీయం,బాలనాగమ్మ,భక్త ప్రహ్లాద,లవకుశ, మార్కండేయ, చంద్ర మతి,సతీ సావిత్రి, శ్రీ వీర బ్రహ్మంగారి చరిత్ర ఇలా చాలా నాటకాల్లో పలు పాత్రలు ధరించి కళాకారుడిగా రాణించాడు.నేటి ఆధునిక రంగంలో వీటికి ఆధారణ కరువై అటు తన కులవృత్తి నడువక కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది. దీనికి తోడు ఆయన కన్న కూతురు పెళ్ళీడు దాటినా పుట్టుకతో అవిటిది కావడం తో ఇంటివద్దనే తల్లి దండ్రుల సంరక్షణలోనే ఉండడం ఆ కుటుంబం మనోవేదనతో కొట్టుమిట్టాడుతుంది. ఇలాంటి సమయంలోనే గంగారాం వాహన ప్రమాదానికి గురికావ డం,ఎలాంటి ఆస్తిపాస్థులులేక, కుటుంబ పోషణ కరువయ్యి నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితిలో నున్న తన కుటుంబాన్ని ఆదుకొనేందు కు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించి ఆదుకోవా లని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిని కోరుతు న్నారు. చాలా మంది ప్రాచీన కళలను నమ్ముకొని జీవించే గ్రామీణ కళాకారుల పరిస్థితి ఇలాగే ఉంది. వీరి కుటుంబాల కు ప్రభుత్వం ఉపాధి కల్పించే చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా షిరిడి సాయిబాబా వార్షికోత్సవం



**చురకలు ప్రతినిధి ఎల్లిరెడ్డిపేట జూన్ 21 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామ సమీపంలో గల షిరిడి సాయిబాబా వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది ఆలయ నిర్మాణ కర్త కీర్తిశేషులు ఏరే లచ్చయ్య ఆలయాన్ని నిర్మించగా వారి కుమారుడు ఏరే నర్సయ్య 35వ వార్షికోత్సవాన్ని చేశారు ఉదయం స్వామి వారి చిత్రపటంతొ ఊరేగింపు తీసి స్వామివారి ఆలయం వద్దకు స్వామివారి జెండాను తీసుకొని రావడం జరిగింది అనంతరం అర్చకులు శివశాస్త్రి ఆధ్వర్యంలో రెండు గంటల పాటు హెూమం చేసి ప్రత్యేక పూజలు చేశారు మధ్యాహ్నం గ్రామ ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు సాయంత్రం వరకు స్వామివారి భజనలతో భక్తులు ఆలపించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య నాయకులు దుంపెన రమేష్ బొమ్మిడి రాజలింగం.భారతం ప్రకాష్ లక్ష్మయ్య రాజకుమార్ భక్తులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలు ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 21 :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టు ను ముఖ్యమంత్రి కుట్రతోనే అరెస్టు అని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్ ఖండించారు. వారు మాట్లాడుతూ.. రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిగా పెట్టుకున్నది.రైతుల నుండి ప్రజా ప్రతినిధుల వరకు కేసుల పేరిట అందర్నీ వేధిస్తూ రాక్షసానందం పొందుతున్నది.ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకునే రేవంత్, ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీని గుర్తు చేస్తున్నడు.కేసులు, అరెస్టులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల కు కొత్త కాదు వైఫల్యాలను నిలదీస్తాం, అక్రమంగా అరెస్ట్ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిలివేరు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ సంగీత దినోత్సవ వేడుకలు

**-ఇరువురికి కళారత్న పురస్కారం**

**-గీతాలతో అలరించిన కళాకారులు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 21 :** గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా సమీపంలోని స్ఫూర్తి భవన్ లో శనివారం ప్రపంచ సంగీత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇరువురికి కళారత్న పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కనకం రమణయ్య మాట్లాడుతూ ఫేట్ డి లా మ్యూజిక్ అని పిలువబడే ప్రపంచ సంగీత దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారన్నారు. 1982లో ఫ్రాన్స్‌లో ఫ్రెంచ్ సాంస్కృతిక మంత్రి జాక్ లాంగ్ మొదటిసారిగా ఈ వేడుకలను నిర్వహించారన్నారు. అప్పటినుండి 108 దేశాలలో ప్రపంచ సంగీత దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారన్నారు. దాసరి రామస్వామి, బొత్త భూమయ్యకు గోదావరి కళారత్న పురస్కారాలు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీనివాస్, పలు సంస్థల కళాకారులు రేణికుంట రాజమౌళి, మేజిక్ రాజా, కాసిపాక రాజమౌళి, సోగాల వెంకటి, ఎల్వీ రావు, పి.చంద్రపాల్, అట్ల జగ్గయ్య, టి.అంజిబాబు, కొత్వాల్ రాజయ్య, జూల మోహన్, బీరుక లక్ష్మణ్, ధన్ సింగ్ తదితరులు పాల్గొనగా..నాగుల శ్రీనివాస్, రాంబాబు, రాణి, పరమాత్మ, రామస్వామి, బీమాచారి, అంజలి, మాధవి, నూకల మొండి, ఎజ్జ రాజయ్య, రాజేశ్వరరావు గీతాలు ఆలపించారు.

# జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలు

-కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్న కాంగ్రెస్ నేతలు
-నివేదిత వృద్ధాశ్రమంలో బియ్యం పండ్లు పంపిణీ
-పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్, 21 :** జనహృదయ నేత ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామీ దేవాలయ మాజీ చైర్మన్ టిపిసిసి రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జన్మదినం సందర్భంగా కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో కేకు కట్ స్వీట్లు పంపిణీ చేపట్టారు అనంతరం తిరుమల గంగాధర్ మాట్లాడుతూ జువ్వాడి కృష్ణారావు ఇ లాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆ భగవం తున్ని వేడుకుంటున్నట్లు తెలిపారు అనంతరం నివేదిత వృద్ధాశ్రమంలో 25 కేజీల బియ్యం పండ్లు పంపిణీ చేపట్టారు ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఉపాధ్య క్షులు ఎంఎ నయీం పేస్‌చైర్మన్ ఎలి శెట్టి భూమారెడ్డి నాయకులు పుప్పాల ప్రభాకర్ ఏంబేరి నాగభూషణం మ్యా కల నర్సయ్య నజ్జు దండవేణి వెంకట్, చిలివెరి విజయ్, యతిరాజం నర్సయ్య కటుకం దివాకర్ ఏఆర్ అక్బర్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, నజ్జు హాజీ పురా,చిట్ మెల్లి రంజిత్ తెడ్డు విజయ్ మచ్చ కవిత ఎంబేరి సత్యనారాయణ సైదు గంగాధర్ చిట్యాల లక్ష్మీనారాయణ సోహెల్ ముల్క ప్రసాద్ మ్యాదరి లక్ష్మణ్ దర్శనం రాజు నంతాబాద్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ జీనియస్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 21:** కోరుట్ల పట్టణంలోని లిటిల్ జీని యస్ హైస్కూల్‌లో శనివారం అంతర్జా తీయ యోగా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని యోగా కార్యక్రమాలను నిర్వ హించారు. ప్రముఖ యోగా మాస్టర్ బాడె సుధాకర్ శిక్షణలో పిల్లలంతా చక్కగా యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ అధ్యక్షోపన్యాసం చేస్తూ మన దేశంలో పుట్టిన యోగా అంతర్జాతీ య స్థాయిలో గుర్తింపు పొందిందని, యోగ వలన శరీర రుగ్మతలు,అలసత్వం ,సోమరితనం పోయి ఆరోగ్యంగా వుంటారని అందరూ ప్రతీరోజూ యోగా చేయడం విధిగా అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాల అడ్వైజర్ కటుకం శంకర్ మాట్లాడుతూ మితా హారం,యోగ క్రమశిక్షణ మంచి జీవితాన్ని ఇస్తాయ న్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల కరస్పాండెంట్‌తో పాటు హైస్కూల్ ప్రిన్సిపాల్ కలకుంట్ల రాధాకృష్ణ , డైరెక్టర్ కొత్తరాజు , ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద, ప్రీప్రైమరీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 21 :** యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ప్రగతి స్కూల్ కరస్పాండెంట్ బాలే శేఖర్ అన్నారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రగతి స్కూల్లో విద్యార్థులు యోగ ఆసనాలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగ విద్య ఒక అద్భుతమైన ప్రక్రియగా అభి వర్ణిస్తూ, మన భారతావని ప్రపం చానికి అందించిన ఆరోగ్య ఫలం యోగ అని పేర్కొన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం వలన ఆరోగ్యంగా జీవించవచ్చని ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. యోగా వల్ల మనదేశానికి ప్రపంచంలో ఒక మంచి స్థానం వచ్చిందని, ఇది ప్రతీ భారతీయుడు గర్వపడే అంశం అని,యోగ వల్ల జరిగే లాభాలు గురించి వివరించారు. యోగ వల్ల ఆరోగ్యము చురుకుదనంగా ఉండటమే కాకుండా మానసికంగా కూడా ఒత్తిడిని జయించి ఆరోగ్యంగా ఉండవచ్చు అని సూచిం చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బాలే నిఖిల్, ఉపాధ్యాయులు స్వామి, రమేష్, గోపాల్, రమ్య,సునీత పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 21 :** కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని నిరుద్యోగులకు జూన్ 28న కోరుట్ల పట్టణంలోని కట్కం సంఘయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మెట్ పల్లి బిఆర్ఎస్ 9వ వార్డు ఇన్చార్జి మొరపు తేజ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ జూన్ 28న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 50కి పైగా ప్రముఖ కంపెనీలను ఆహ్వానించి సుమారు 2000 కి పైగా ఉద్యోగాలను కల్పించడమే ధ్యేయంగా మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తున్నారని, కోరుట్ల నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, ఐ టి ఐ, ఫార్మసీ, డిగ్రీ ఇంజనీరింగ్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళ్లు



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 21 :** ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా శనివారం జగిత్యాల జిల్లా, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యం లో నాయకులు, సంఘ సభ్యులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు సంకోజీ రమణ పట్టణంలోని ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి వారి త్యాగాలను గుర్తు చేశారు. జయశంకర్ త్యాగానికి గుర్తింపుగా వారిని తెలంగాణ జాతిపితగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోగిటి గంగాధర్, మడకాపురం శ్రీనివాస్, శ్రీపెల్లి భూమయ్య, పడకండి నరహరి, గాజోజు శివకుమార్, కర్ర సంఘం అధ్యక్షులు కుంభోజి నారాయణ, రంగోజి నారాయణ, కొత్తపెల్లి శ్రీనివాస్, కోరకంటి రాము, కొమ్మరోజు రాజేందర్, శ్రీమంతుల హనుమన్లు, నాంపల్లి కారామస్వామి, పాలోజీ సత్యం శ్రీగాదే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం




**చురకలు,విలేఖరి, వెల్గటూర్, జూన్ 21 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం వి ఎస్ ఆర్ గార్డెన్ లో శనివారం మండల బిజెపి ఆధ్వర్యంలో అంతర్జా తీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యోగ శిక్షకులు గట్లరాజేందర్,ప్రాణాయామం తోపాటు పలుయోగ ఆసనాలలో శిక్షణనిచ్చారు. సనాతనధర్మం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గోపతి జనార్ధన్, సీనియర్ మండల బిజెపి నాయకులు పారువెల్లి జీవన్రావు, సంగ వెంకటగిరి,దేశముఖ్,శివన్న, ధన శెట్టి సత్యనారాయణ, మునిమడుగుల భూమేష్, దుంపిటి కిరణ్, జక్కుల మహేష్, బండారి రాజేందర్, సుద్దాల రమేష్, సిరిపురం తిరుపతి, సురమల్ల కిషన్, శాతర్ల సుమన్, బిసవేని హరీష్, పత్తిపాక శంకరయ్య, చాతర్ల శేఖర్,నరేష్ చారి, రాపాక నిఖిల్, అత్తే మహేష్, కరడే చక్రపాణి, బియ్యాల రాజన్న తదితరులు పాల్గొన్నా రు.

## మంత్రి అడ్లూరిని కలిసిన టిఎన్జీఓలు



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 21 :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను శనివారం డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో టిఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు, జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరిని శాలువా తో సన్మానించి, పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరపున తన వంతు కృషి చేస్తానన్నారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర సహాధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, హైదరాబాద్ సిటీ అధ్యక్షులు శ్రీకాంత్, జగిత్యాల ట్రెసా అధ్యక్షులు ఎండీ. వకీల్, మహమూద్, రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన



**చురకలు విలేకరి, కొడిమ్యాల, జూన్ 21 :** కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జయపాల్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి వచ్చిన 20 మంది గర్భిణీలను పరీక్షించి వారి ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ గర్భవతులు అందరూ కూడా పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకుంటూ, వైద్యాధికారుల సలహా మేరకు మందులు వాడుకోవాలని,అందరూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేయించుకోవాలని తెలిపారు. మాత శిశు ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలకు ప్రాధా న్యతని ఇస్తారని, వైద్యులు అందుబాటులో ఉండి డెలివరీలను చేస్తారని, అందరూ కూడా మాతశిశు కేంద్రానికి వచ్చి డెలివరీలు చేయించుకోగలరని సూచించారు . ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ నరేష్, డాక్టర్ పరమేశ్వరి , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, సూపర్వైజర్ శ్యామ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవనం గడువులోగా పూర్తి చేయాలి

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ఆకస్మిక తనిఖీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 21 :** ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెడికల్ కళాశాల సమీపంలో రూ. 5 కోట్ల నిధులతో ఎకరం స్థలంలో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఇందిరా మహిళాశక్తి భవన నిర్మాణ పనులను ఈ ఏడాది నవంబర్ లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భవనం అందుబాటులోకి వస్తే మహిళా సంఘాల సభ్యులకు మీటింగులు, శిక్షణ వివిధ ప్రభుత్వ అవసరాలకు ఎంతో ఉపయోగపడు తుందని వివరించారు.

**ప్రశ్నలు అడిగి.. సమాధానాలు రాబట్టి.**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా వంట గది,స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు.అనంతరం తరగతి గదుల్లో పాఠ్యాంశాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు మ్యాథ్స్ పాఠ్యాంశాలుబోధించి.. ప్రశ్నలు వేసి.. సమాధానాలు రాబట్టారు.ప్రతి పాఠ్యాంశాన్ని శ్రద్ధగా చదవాలని,అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యాలయం ఎస్ఓ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నర్సరీల్లో మొక్కలను విరివిగా పెంచాలి



**-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, జూన్ 21 :** వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు నర్సరీల్లో మొక్కలను విరివిగా పెంచాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని నర్సరీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా నాటేందుకు పూల మొక్కలతో పాటు పండ్ల మొక్కలు జామ,సీతాఫలం,అల్లనేరుడు, దానిమ్మ, సపోటా,నిమ్మ,మునుగ మొక్కలను పెంచాలని సూచించారు. జిల్లాలో 47 లక్షల మొక్కలను నర్సరీల్లో పెంచుతున్నారని,అధికారులు వన మహోత్సవానికి ఏర్పాట్లు చేసుకొని గుంతలు తీసి సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అనంతరం మండలకేంద్రంలోని తహసీల్ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిడి ఆర్డిఏ రఘువరణ్,ఎంపిడిఓచంద్రశేఖర్, తహసీల్దార్ ప్రసాద్,అధికారులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**శుభాకాంక్షలు తెల్పిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 21 :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగ,వయోవృద్ధుల శాఖ మంత్రి, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఠాకూర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొని మంత్రి లక్ష్మణ్ కుమార్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 8న మంత్రిగా లక్ష్మణ్ కుమార్, ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. అర్చకులు, వేద పండితులు, క్రిస్టియన్ మత పెద్దలు, మంత్రి అడ్లూరి చాంబర్ లో వేదమంత్రాలతో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. కరీంనగర్ , ధర్మపురి , జగిత్యాల, చొప్పదండి , వేములవాడ, పెద్దపల్లి ,రామగుండం, తదితర నియోజకవర్గాల నుండి కాంగ్రెస్ శ్రేణులు నాయకులు, మంత్రి లక్ష్మణ్ కుమార్, అభిమానులు అనుచరులు తరలి రావడంతో సెక్రటేరియట్ మొదటి అంతస్తు ప్రాంగణం పోటెత్తింది. పోలీస్ అధికారులు జోక్యం చేసుకొని అభిమానుల రద్దీని క్రమబద్దీకరించారు. ధర్మపురి నియోజకవర్గం నుండి బుగ్గారం, పెగడపల్లి, ధర్మారం, గొల్లపల్లి, ధర్మపురి, వెల్గటూర్ మండలాల నుండి వేముల సుభాష్, తాటిపర్తి శోభరాణి,ఎన్నం కిషన్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, రాముల నర్సగౌడ్, దినేష్, లక్ష్మణ్, శ్రీనివాస్,శైలెందర్రెడ్డి, పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని మంత్రి లక్ష్మణ్ కుమార్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి



**చురకలు విలేకరి, ఎండపల్లి, జూన్ 21 :**

ఎండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ జాతి ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ 14వ వర్ధంతి సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం వారి చిత్రా పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సిపెల్లి శంకరయ్య చారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం తుది శ్వాస వరకూ పోరాటం చేసిన ఉద్యమ పితామహుడు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రోజు వెంకటాచారి తిప్పర్తి గౌరయ్య చారి,పోలోజు శ్రీనివాస్ చారి,కొత్త బ్రహ్మయ్య చారి, సింహరాజు లక్ష్మీనారాయణ చారి, ముల్కల శ్రీనివాస్ చారి, గొల్లపల్లి పుల్లయ్య చారి, మడప సత్యనారాయణ చారి, కట్ల శ్రీకాంత్ చారి, చొప్పదండి అరవింద చారి, మడుపు రణధీర్ చారి, తిప్పర్తి సత్యనారాయణ చారి, మడప మనోజ్ చారి,కొమ్ము రాంబాబు, హనుమంతరావు, గోన చంద్రారెడ్డి, కట్ల ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం,
# ఒత్తిడి నుండి విముక్తి, ప్రశాంత జీవనం సాధ్యం

**-కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, జూన్ 21:** యోగా ద్వారా మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చుని,ఆరోగ్యం చేకూరి ప్రశాంత జీవితాన్ని గడపవచ్చని కరీంనగర్ పోలీసు కమిషనర్ శ్రీ గౌష్ ఆలం అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో దినచర్యగా మార్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ సహకారంతో కరీంనగర్ పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో యోగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పోలీసు కమిషనర్ శ్రీ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ, మానసిక ఒత్తిడిని జయించడానికి, ఆరోగ్యం మరియు ప్రశాంత జీవితానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ముఖ్యంగా పోలీసులకు శారీరక, మానసిక ఒత్తిడులు అధికంగా ఉంటాయని, వాటిని అధిగమించడానికి యోగా అభ్యసించడం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. వేల సంవత్సరాల నుండి యోగా భారత దేశ సంస్కృతిలో భాగంగా ఉండటం మనకు లభించిన గొప్ప గౌరవమని, ప్రపంచ దేశాలు యోగా ప్రాముఖ్యతను గుర్తించి ప్రత్యేక గుర్తింపునిచ్చాయని తెలిపారు. చేసే పనిపై శ్రద్ధ పెంచుకోవడానికి, మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి యోగా ఎంతో ఉపకరిస్తుందని, యోగాను నిజ జీవితంలో ఒక అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన యోగా ట్రైనర్లు పోలీసు అధికారులు, సిబ్బందితో యోగా ఆసనాలు, ప్రాణాయామం,ధ్యానం, సూర్య నమస్కారాలు తదితర ఆసనాలు చేయించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ ప్రజలకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం తెలంగాణ పోలీసు యాంటీ నార్కోటిక్ బ్యూరో వారి మిషన్ పరివర్తన్ లో భాగంగా, జూన్ 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహించనున్న మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను విజయవంతం చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, యువతకు వాటి దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను తెలియజేసి చైతన్యం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో భాగస్వామ్యులై డ్రగ్ రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడతామని పోలీసు కమిషనర్ తో పాటు యోగా కార్యక్రమంలో పాల్గొన్న అధికారులంతా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు విజయ్ కుమార్, వేణుగోపాల్, ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్, సృజన్ రెడ్డి, జాన్ రెడ్డి, శ్రీలత, సదన్ కుమార్ , రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్, శ్రీధర్ రెడ్డి, సురేష్ లతో పాటు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన యోగా ట్రైనర్లు జి.ఎస్. అరుణ్ కుమార్ (స్టేట్ టీచర్స్ కో-ఆర్డినేటర్), జాగిరి రాజు (డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్), మాడికంటి సరస్వతి, మరియు 300 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, జూన్ 21 :**

ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేట గ్రామ ప్రభుత్వ పాఠశాలలో టీపీసీసీ జువ్వాడి కృష్ణారావు జన్మదినం సందర్భంగా శనివారం విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు టై, బెల్టులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఏలాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.